NATIONAL SERVICE SCHEME

K.B. N. COLLEGE (A): VIJAYAWADA

# THE LIFE OF A MOTHER SHOULD BE AN IDEAL IN THE SERVICE SECTOR

26/08/2021

Mother Theresa Jayanti function was held on Thursday 26th August 2021 at the college premises under NSS Units of Kakaraparthi Bhavanarayana College. On this occasion Principal Sri E.Vara Prasad and other dignitaries paid tributes to Mother Theresa. He later said she was inspired by social services around the world and was an inspiration to many organizations in the world, including the homeless, the downtrodden, disabled and supported them. Everyone wants should know about her life, which has won many awards, including the Nobel Prize. He asked to take the service quality in her as an ideal and be supportive to the society. The event was attended by Vice Principal Dr. K. Naveen Kumar, Academic Director Sri PL Ramesh, Junior College Principal Dr. K.S.Prakash, NSS Programme officers Sri J.Panduranga Rao, Sri V.Seshagiri Rao, D. Pawan Kumar faculty members Dr. M. V. Srinivasa Rao, and others.



# మదర్ థెరిస్సా స్ఫూర్తితో ముందడుగు



**మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీకాంత్, శేషగిరిరావు**



**మదర్ థెరిస్సాకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ వరప్రసాద్ తదితరులు**

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** భారతరత్న మదర్ థెరిస్సా జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరు తమకు తోచినంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా జయంతి కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే సామాజిక సేవలకు ఆమె స్ఫూర్తి అన్నారు. సమాజంలోని నిరాశ్రయులు, అట్టడుగు వర్గాలు, వికలాంగులను అక్కున చేర్చుకొని వారికి అండగా నిలిచిన మదర్ థెరిస్సా ప్రపంచంలోని ఎన్నో సంస్థల నిర్మాణానికి ప్రేరణగా నిలిచారని వివరించారు. ఆమెలోని సేవా గుణాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి అండగా ఉండాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పీఎల్ రమేష్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కె.ప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**దుప్పట్ల పంపిణీ..**

**వించిపేట (విజయవాడ పశ్చిమ):** అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వించిపేట ఖాదర్‌సెంటర్‌లో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ పాల్గొని మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు దుపట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా రోగులకు సేవలు చేస్తూ కష్టాల్లో ఉన్నవారిని అక్కున చేర్చుకుని తన జీవితాన్నే పేదల కోసం అంకితం చేసిన మహనీయురాలు మదర్ థెరిస్సా అని వివరించారు. 55వ డివిజన్ కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ 50వ డివిజన్ ఇన్‌చార్జి బంకా విజయ పాల్గొన్నారు.

**మదర్ థెరిస్సా సేవలు స్ఫూర్తిదాయకం..**

**భవానీపురం(విజయవాడ పశ్చిమ):** భారతరత్న మదర్ థెరిస్సా అందించిన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని శేషగిరిరావు ఆధ్వర్యంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన జీవితాన్ని సేవలకే అంకితం చేసిన మానవతామూర్తి థెరిస్సా భావితరాలకు ఆదర్శనీయమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు పఠాన్ కరీంఖాన్, మద్దిల రామకృష్ణ, ఎస్సీ నాయకులు పి. నాగభూషణం, బీసీ నాయకులు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 27 August 2021
https://epaper.sakshi.com/c/62728162